విశ్వభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాల - గుడివాడ

తరగతి : 10వ OBJECTIVE ASSIGNMENT విషయం : తెలుగు వ్యాకరణములు

**WORK SHEET - 2**

.................................................................................................................................................

పాఠ్యాంశములు : మా ప్రయత్నం, మాణిక్యవీణ, గోరంత దీపాలు, భిక్ష, చిత్రగ్రీవం

**I. ఈ క్రింది పరిచిత ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి.** **12×1 = 12**

1. **విజ్ఞానం** పెంచుకోకపోతే భవిష్యత్తు అంధకారమవుతుంది. గీతగీసిన పదానికి వికృతి పదం రాయండి.
2. విద్యార్థులు విజ్ఞాన**యాత్ర**కు బస్సులో బయలుదేరారు. గీతగీసిన పదానికి వికృతి పదం రాయండి.
3. సింహాలు **గొబల్లో** నివశిస్తాయి. గీతగీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.
4. విద్యార్థులు విహారయాత్రకై సూర్యలంక వెళ్లాడు. అక్కడి పయోనిధి అత్యంత సుందరంగా ఉంటుంది. సూర్యోదయ సమయంలో సముద్రంలోని అలలు కనువిందు చేస్తాయి. పిల్లలందరు సముద్రస్నాం చేశారు.

   - ఈ వాక్యాల్లోని విసర్గసంధి పదాన్ని గుర్తించి రాయండి.
5. పల్లెవాసులకు జీవనోపాధి అవసరం. దానికోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు. పల్లెటూరి వాతావరణం మనోహరంగా ఉంటుంది. - ఈ వాక్యాల్లోని టుగాగమ సంధిని గుర్తించి రాయండి.
6. పిల్లలు ఉదయాన్నే లేచారు. సూర్యోదయానికి ముందుగా వ్యాయామము చేశారు. వారంతా నిశ్చింతగా మీగడ పాలు తాగారు. ఆనందోత్సాహాలతో గడిపారు. - ఈ వాక్యాలలోని శ్చుత్వసంధి పదాన్ని గుర్తించి రాయండి.
7. విజయం సాధించాలంటే పనిపై **శ్రద్ధాసక్తులు** చూపాలి. - గీతగీసిన పదానికి సమాసం పేరు రాయండి.
8. కొంతమంది **అసాధారణ** ప్రజ్ఞావంతులుంటారు. - గీతగీసిన పదానికి సమాసం పేరు రాయండి.
9. ఏదో **నాలుగుగీతలు** గీస్తే చిత్రకారుడు కాదు. - గీతగీసిన పదానికి సమాసం పేరు రాయండి.
10. వానలు బాగా కురిస్తే పంటలు బాగా పండుతాయి. - ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం?
11. రాధ ఆలోచిస్తూ సైకిలు తొక్కుతుంది. - ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం?
12. తాత భారతం చదివి నిద్రపోయాడు. - ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం?

**II. ఈ క్రింది పద్యాన్ని చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1= 5**

సద్గోష్ఠి సిరియు నొసగును
సద్గోష్ఠియె కీర్తిఁబెంచు, సంతుష్టియు. నా
సద్గోష్ఠియె యొనగూర్చును.
సద్గోష్ఠియె పాపములను చఱచు కుమారా !

**ప్రశ్నలు :**

అ) సద్గోష్ఠి దేన్ని ఇస్తుంది?

ఆ) కీర్తిని పెంచేది ఏది?

ఇ) ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

ఈ) ఈ పద్యంలో మకుటం ఏది?

ఉ) పాపములను పోగొట్టేది ఏది?

**III. ఈ క్రింది వాక్యాలను చదవండి. ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి ఆ కాండల పేర్లు రాయండి.** **5×1= 5**

అ) ఇంద్రుడు మాతలితో పాటు తన రథాన్ని రాముని కోసం పంపించాడు.

ఆ) లక్ష్మణుడు శూర్పణఖ యొక్క ముక్కు చెవులు కోశాడు.

ఇ) హనుమంతుడు సన్యాసి రూపంలో రామలక్ష్మణులు వద్దకు వచ్చాడు.

ఈ) మైనాకుడు మానవరూపం ధరించి హనుమంతుని ముందు కన్పించాడు.

ఉ) కైకేయి కోరిన రెండు వరాలు విని దశరథుడు కృంగిపోయాడు.